బడుల్లో పురుగుల అన్నమే దిక్కు

- రేవంత్‌రెడ్డి ఇలాకాలో..

సీఎం రేవంత్ ప్రాతినిధ్యం వహిస్తున్న నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం కోస్గి మండలంలోని నాచారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పురుగుల అన్నమే పెడుతున్నారు. ఆ అన్నం తినక శనివారం విద్యార్థినులు నిరసన తెలిపారు. తాండూర్ – మహబూబ్‌నగర్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఉడికీ.. ఉడకని, పురుగుల అన్నం, నాణ్యతలేని భోజనం పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

- మద్దూరు (కోస్గి)

- విద్యార్థుల నిరసన

పురుగుల అన్నం పెడుతున్నారంటూ నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మోడల్ కళాశాల వసతి గృహ విద్యార్థినులు నిరసన తెలిపారు. శుక్రవారం రాత్రి వడ్డించిన అన్నంలో పురుగులు రావడంతో కొందరు విద్యార్థినులు తినలేదు. శనివారం ఉదయం, మధ్యాహ్నం కూడా తినకుండా నిరసనకు దిగారు. అయితే ఐదుగురు విద్యార్థినులు కడుపునొప్పితో బాధపడుతుండగా కేర్ టేకర్ వారిని స్థానిక ప్రైవేటు దవాఖానకు తీసుకెళ్లారు. భోజనం చేయకపోవడంతోనే గ్యాస్ట్రిక్ సమస్యతో నొప్పి వస్తుందని వైద్యులు తెలిపారు.

- వెల్దండ

- కొత్తపల్లిలో కారం మెతుకులే..

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం కొత్తపల్లి పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఉప్పు కారం లేని పప్పు వడ్డించడంతో తినేందుకు ఇష్టపడలేదు. ఆకలిగా ఉందని చెప్పడంతో కారం, నూనె ఇవ్వగా విద్యార్థులు దాంతోనే కడుపు నింపుకొన్నారు. విషయం తెలుసుకున్న వారి తల్లిదండ్రులు శనివారం బడికి వచ్చి మధ్యాహ్న భోజనాన్ని అడ్డుకుని ఎంఈవోకు నాగనాథ్‌కు ఫిర్యాదు చేశారు.

- కోటగిరి

గుండెపోటుతో ఆటోడ్రైవర్ మృతి

- ఉపాధి లేక, ఫైనాన్షియర్ల వేధింపులు తట్టుకోలేక..
- వరంగల్ జిల్లా కాట్రపల్లిలో విషాదం

చింతిరెడ్డి రాంరెడ్డి (ఫైల్)

సంగెం, ఆగస్టు 3: ఓ వైపు ఉపాధి లేక పోవడం.. మరోవైపు ఆటో కిస్తీలు కట్టకపోవడంతో ఫైనాన్షియర్ల వేధింపులతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన ఓ ఆటో డ్రైవర్ శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. ఈ ఘటన వరంగల్ జిల్లా సంగెం మండలం కాట్రపల్లిలో జరిగింది. కుటుంబ సభ్యులు, గ్రామస్థుల కథనం ప్రకారం.. కాట్రపల్లికి చెందిన ఆటో డ్రైవర్ చింతిరెడ్డి రాంరెడ్డి(55) న్యూడెమోక్రసీ ఆటో యూనియన్‌లో సభ్యుడు. కాంగ్రెస్ సర్కార్ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ఆటోకు గిరాకీ లేక కొన్ని నెలలుగా ఇబ్బంది పడుతున్నాడు. ఈ క్రమంలో మూడు నెలలుగా డబ్బులు ఎల్లక ఆటో ఫైనాన్స్ కిస్తీలు కట్టలేదు. దీంతో ఫైనాన్షియర్లు ఇంటికి వచ్చి డబ్బులు కట్టకపోతే ఆటో గుంజుకుపోతామని హెచ్చరించారు. రోజూ ఫోన్లు చేస్తూ డబ్బులు చెల్లించాలని, లేకపోతే ఆటో ఎక్కడ కనిపిస్తే అక్కడ గుంజుకుంటామని బెదిరించారు. చేతిలో చిల్లి గవ్వ లేక, కుటుంబం గడవని పరిస్థితిలో కిస్తీలు ఎలా కట్టాలని తీవ్ర మానసిక ఒత్తిడికిలోనైన రాంరెడ్డి శనివారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. ఆయనకు తల్లి, భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆటో డ్రైవర్ రాంరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

కరెంట్ షాక్‌తో ఇద్దరు రైతులు మృతి

- భూపాలపల్లి జిల్లాలో ఘటనలు

రమేశ్, మోర్తల లక్ష్మారెడ్డి (ఫైల్)

రేగొండ/చిట్యాల, ఆగస్టు 3 : విద్యుదాఘాతంతో వేర్వేరు చోట్ల ఇద్దరు రైతులు మృతి చెందిన ఘటనలు శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చోటుచేసుకున్నాయి. రేగొండ మండలం రూపిరెడ్డిపల్లికి చెందిన రైతు పంచగిరి రమేశ్ (35) వరి నాటు వేసేందుకు ఇనుప గొర్రును భుజంపై వేసుకొని వెళ్తున్నాడు. సమ్మయ్యకుంట కట్టపై వేలాడుతున్న కరెంటు వైర్లకు ఇనుప గొర్రు తగిలి షార్ట్ సర్క్యూట్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాన్స్ కో అధికారుల నిర్లక్ష్యం వల్లే రమేశ్ మృతి చెందాడని కుటుంబ సభ్యులు పరకాల– భూపాలపల్లి జాతీయ రహదారిపై మృతదేహంతో ఆందోళనకు దిగారు. సీఐ మల్లేశ్‌యాదవ్, ఎస్సై రవికుమార్ న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కాగా చిట్యాల మండలం ముచిని పర్తి శివారులోని గుంటూరుపల్లికి చెందిన మోర్తల లక్ష్మారెడ్డి(35) తన పొలంలో వరి నారుకు నీరు పెట్టేందుకు మోటర్ ఆన్ చేస్తుండగా, ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు.

మరో రైతు ఆత్మహత్య

- వానలు రాక.. పెట్టుబడి లేక.. అప్పులు తీరక బలవన్మరణం
- సిద్దిపేట జిల్లాలో విషాదం

సత్తయ్య (ఫైల్)

చేర్యాల, ఆగస్టు 3: వానలు రాక.. పెట్టుబడి లేక.. ఉన్న అప్పులు తీరక మనస్తాపంతో మరో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన సిద్దిపేట జిల్లాలో శనివారం చోటు చేసుకున్నది. చేర్యాల మండలం చిట్యాలకు చెందిన రైతు మ్యాక సత్తయ్య(35) తన రెండున్నర ఎకరాల్లో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల వర్షాభావ పరిస్థితులు నెలకొనడం, పెట్టుబడికి డబ్బులు అందక ఇబ్బందులు పడుతున్నాడు. అప్పటికే ఉన్న రూ.5 లక్షల అప్పు తీర్చే మార్గంలేక మనస్తాపానికి గురయ్యాడు. శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సత్తయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా ప్రవేశాలకు నోటిఫికేషన్

వరంగల్, ఆగస్టు 3(నమస్తేతెలంగాణ) : రాష్ట్రంలోని ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదుకు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా యూనివర్సిటీ పరిధిలోని వైద్య దంత కళాశాలల్లోని కన్వీనర్ కోటా సీట్లను భర్తీ చేయనున్నారు. నీట్ 2024లో అర్హత సాధించిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నెల 4న ఉదయం 6 నుంచి 13వ తేదీ సాయంత్రం 6 వరకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం సూచించింది. ప్రవేశాలకు సంబంధించి అర్హత, ఇతర సమాచారం కోసం యూనివర్సిటీ వెబ్‌సైట్ డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ.కేఎన్‌ఆర్‌యూహెచ్‌ఎస్.టీఈ ఎల్‌ఏఎన్‌జీఏఎన్‌ఏ.జీఓవీ.ఐఎన్‌లో సందర్శించాలని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో పేర్కొన్నాయి.

పీజీ డెంటల్ ప్రవేశాలు

రాష్ట్రంలోని పీజీ డెంటల్ సీట్ల భర్తీకి వరంగల్ కాళోజీ నారాయణరావు విజ్ఞాన విశ్వవిద్యాలయం నోటిఫికేషన్‌ను శనివారం విడుదల చేసింది. నీట్–ఎండీఎస్ 2024 పరీక్షలో అర్హత సాధించినవారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఎండీఎస్ కోర్సులో కన్వీనర్ కోటా సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో ఈ నెల 4న నుంచి 8వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. వివరాలకు http;//www. knruhs.telangana.gov.in సంప్రదించాలని యూనివర్సిటీ వర్గాలు పేర్కొన్నాయి.

ఎస్సీ అభివృద్ధి కమిషనర్‌గా శ్రీదేవి

- ఐదుగురు ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): ఐదుగురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. టీకే శ్రీదేవిని ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా నియమించింది. ఏఏఎం రిజ్వీకి వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. శ్రీనివాస్‌రెడ్డిని మార్క్‌ఫెడ్ ఎండీగా, ఎస్ హరీశ్‌ను రెవెన్యూ శాఖ సంయుక్త కార్యదర్శిగా, చంద్రశేఖర్‌రెడ్డిని హాకా ఎండీగా, ప్రియాంకను పురపాలక శాఖ డిప్యూటీ సెక్రటరీగా, వికాస్‌రాజ్‌ను రవాణాశాఖకు బదిలీ చేసింది.

డిప్యూటీ కలెక్టర్లుగా 9 మంది తహసీల్దార్లు

హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం 9మంది తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించింది. సీహెచ్ రామ్మూర్తి, టీ వెంకటేశం, కే సుశీల, ఎం జయమ్మ, ఏ యాదగిరి, ఎన్ నిర్మల, ఎల్ సుధ, సీహెచ్ విశాలక్ష్మి, బీ గీతకు పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

రష్యా ఎగ్జిబిషన్‌లో వరంగల్ 'కలంకారి దరీస్'

హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): వరంగల్ 'కలంకారి దరీస్'కు అరుదైన అవకాశం దక్కింది. రష్యాలో భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో చోటు సంపాదించుకుంది. 'ఒక రాష్ట్రం ఒక ఉత్పత్తి విధానాన్ని' ప్రపంచమంతా ప్రచారం చేసే కార్యక్రమంలో భాగంగా రష్యాలో భారత రాయబార కార్యాలయం, ఓరియంటల్ స్టడీస్, రష్యన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సంయుక్తంగా 10 రాష్ట్రాలకు చెందిన 21 రకాల భారత చేతివృత్తి ఉత్పత్తులతో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశాయి. అందులో తెలంగాణ నుంచి వరంగల్ జిల్లాలోని కలంకారి దరీస్‌ను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించినట్టు రష్యాలో భారత రాయబారి వినయ్‌కుమార్ వెల్లడించారు.

సర్కారుపై ప్రజా నిరసన

- ట్రిపుల్ ఆర్ భూసర్వేను అడ్డుకున్న రైతులు

మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం రెడ్డిపల్లిలో ట్రిపుల్ ఆర్ నిర్మాణానికి భూసర్వే చేయడానికి శనివారం గ్రామానికి వచ్చిన అధికారులను భూములు కోల్పోతున్న రెడ్డిపల్లి, చిన్నచింతకుంట రైతులు అడ్డుకున్నారు. రైతులు సర్వే చేసే ప్రాంతంలో బైఠాయించారు. ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి పోలీస్, సీఆర్పీ బలగాలతో రావడంతో రెడ్డిపల్లిలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అధికారులు, రైతుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం ధర కట్టించి భూసేకరణ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. దీంతో సర్వే చేయకుండానే అధికారులు వెనుతిరిగారు.

- నర్సాపూర్

మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం కురుమూర్తి గ్రామ మహిళలు శనివారం మంచి నీటి కోసం ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. 20 రోజులుగా తాగునీటి ఎద్దడి నెలకొన్నదని, మిషన్ భగీరథ నీరు సక్రమంగా రావడం లేదని వారు మండిపడ్డారు. పంప్‌హౌస్ వద్దకు చేరుకొని తాళం వేసి అక్కడి నుంచి దేవరకద్ర నుంచి ఆత్మకూరు వెళ్లే రహదారిపై బైఠాయించారు.

- దేవరకద్రరూరల్ (చిన్న చింతకుంట)

- ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

గ్యారెంటీలు అమలు చేయాలని ధర్నా

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ధర్నాలు నిర్వహించారు. బోధన్, ఆర్మూర్‌లోని ఆర్డీవో ఆఫీసుల ఎదుట అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేపట్టారు. బోధన్ ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏఐపీకేఎస్ నాయకులు బైఠాయించారు.

- శక్కర్‌నగర్

- వీధి దీపాల కోసం దీక్ష

వీధి దీపాలు బిగించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలం రాయకూర్ గ్రామస్థులు శనివారం పంచాయతీ కార్యాలయం ఎదుట దీక్షకు దిగారు. లైట్లు లేక రాత్రి వేళ తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని, వీధి దీపాలపై అడిగితే బడ్జెట్ లేదని సమాధానమిస్తున్నారని వారు మండిపడ్డారు.

- రుద్రూర్

- పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం పేరు మార్పు ప్రకటనపై ఆగ్రహం

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చి.. మరోపేరు పెడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటనపై శనివారం జనగామలో ఆర్యవైశ్య సంఘాలు నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘాల నేతలు గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి వినూత్నరీతిలో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకుడు హరిశ్చంద్రగుప్త మాట్లాడుతూ.. 40 ఏండ్ల క్రితం నామకరణం చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చాలని సీఎం రేవంత్‌రెడ్డి యోచించడం సరికాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ఆలోచన విరమించుకోవాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

- జనగామ

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.
PUB/0762

నెం.Y/C/e-Auction/HYB/2024, తేదీ: 02.08.2024

దక్షిణ మధ్య రైల్వేలోని హైదరాబాద్ డివిజన్‌లో వివిధ ప్రదేశాల కొరకు ఇ–వేలం ద్వారా టెండర్లు కోరుటకు సంబంధించి ఆక్షన్ కేటలాగ్ దిగువ జతపరచబడినది:

క్ర.సం.: 01, కేటగిరి: పార్కింగ్, కేటలాగ్ నెం.HYB–PRKG–038, వివరాలు: సిద్దిపేట మరియు మలక్‌పేట్ (మెయిన్) రైల్వే స్టేషన్ వద్ద పార్కింగ్ లాట్ అందజేయుట. వేలం తేది: 12.08.24, వేలం ప్రారంభ సమయం: 11.30, వేలం ముగింపు సమయం: 12.10

క్ర.సం.: 02, కేటగిరి: వాటర్ వెండింగ్ మెషీన్స్ (WVMs), కేటలాగ్ నెం.HYB-WVM-005, వివరాలు: కాచిగూడ స్టేషన్ వద్ద స్టాండ్ అలోన్ ప్రాతిపదికన వాటర్ వెండింగ్ మెషీన్స్ నెలకొల్పుట మరియు నిర్వహణ కొరకు కాంట్రాక్ట్ ఇచ్చుట–05 యూనిట్లు. వేలం తేది: 14.08.2024, వేలం ప్రారంభ సమయం: 10.00, వేలం ముగింపు సమయం: 11.50

క్ర.సం.: 03, కేటగిరి: వాటర్ వెండింగ్ మెషీన్స్ (WVMs), కేటలాగ్ నెం.HYB–WVM–005, వివరాలు: సీతాఫల్‌మండి–1, విద్యానగర్–1, మలక్‌పేట్–1, హుస్సుగూడ–1 మరియు ఫలక్‌నుమా –(2 యూనిట్లు) స్టేషన్ వద్ద స్టాండ్ అలోన్ ప్రాతిపదికన వాటర్ వెండింగ్ మెషీన్స్ నెలకొల్పుట మరియు నిర్వహణ కొరకు కాంట్రాక్ట్ ఇచ్చుట–మొత్తం WVMs–06 యూనిట్లు. వేలం తేది: 14.08.2024, వేలం ప్రారంభ సమయం: 10.00, వేలం ముగింపు సమయం: 11.50

క్ర.సం.: 04, కేటగిరి: వాటర్ వెండింగ్ మెషీన్స్ (WVMs), కేటలాగ్ నెం.HYB–WVM–005, వివరాలు: కర్నూలు సిటీ స్టేషన్ వద్ద స్టాండ్ అలోన్ ప్రాతిపదికన వాటర్ వెండింగ్ మెషీన్స్ నెలకొల్పుట మరియు నిర్వహణ కొరకు కాంట్రాక్ట్ ఇచ్చుట–03 యూనిట్లు– మొత్తం WVMs –03 యూనిట్లు. వేలం తేది: 14.08.2024, వేలం ప్రారంభ సమయం: 10.00, వేలం ముగింపు సమయం: 11.50

క్ర.సం.: 05, కేటగిరి: వాటర్ వెండింగ్ మెషీన్స్ (WVMs), కేటలాగ్ నెం.HYB–WVM–005, వివరాలు: నిజామాబాద్ స్టేషన్ వద్ద స్టాండ్ అలోన్ ప్రాతిపదికన వాటర్ వెండింగ్ మెషీన్స్ నెలకొల్పుట మరియు నిర్వహణ కొరకు కాంట్రాక్ట్ ఇచ్చుట–03 యూనిట్లు– మొత్తం WVMs–03 యూనిట్లు. వేలం తేది: 14.08.2024, వేలం ప్రారంభ సమయం: 10.00, వేలం ముగింపు సమయం: 11.50

క్ర.సం.: 06, కేటగిరి: వాటర్ వెండింగ్ మెషీన్స్ (WVMs), కేటలాగ్ నెం.HYB–WVM–005, వివరాలు: మహబూబ్‌నగర్ స్టేషన్ వద్ద స్టాండ్ అలోన్ ప్రాతిపదికన వాటర్ వెండింగ్ మెషీన్స్ నెలకొల్పుట మరియు నిర్వహణ కొరకు కాంట్రాక్ట్ ఇచ్చుట–02 యూనిట్లు– మొత్తం WVMs–02 యూనిట్లు. వేలం తేది: 14.08.2024, వేలం ప్రారంభ సమయం: 10.00, వేలం ముగింపు సమయం: 11.50

క్ర.సం.: 07, కేటగిరి: వాటర్ వెండింగ్ మెషీన్స్ (WVMs), కేటలాగ్ నెం.HYB–WVM–005, వివరాలు: బాసర స్టేషన్ వద్ద స్టాండ్ అలోన్ ప్రాతిపదికన వాటర్ వెండింగ్ మెషీన్స్ నెలకొల్పుట మరియు నిర్వహణ కొరకు కాంట్రాక్ట్ ఇచ్చుట–01 యూనిట్– మొత్తం WVMs–01 యూనిట్. వేలం తేది: 14.08.2024, వేలం ప్రారంభ సమయం: 10.00, వేలం ముగింపు సమయం: 11.50

క్ర.సం.: 08, కేటగిరి: వాటర్ వెండింగ్ మెషీన్స్ (WVMs), కేటలాగ్ నెం.HYB–WVM–005, వివరాలు: కామారెడ్డి స్టేషన్ వద్ద స్టాండ్ అలోన్ ప్రాతిపదికన వాటర్ వెండింగ్ మెషీన్స్ నెలకొల్పుట మరియు నిర్వహణ కొరకు కాంట్రాక్ట్ ఇచ్చుట–2 యూనిట్లు– మొత్తం WVMs–02 యూనిట్లు. వేలం తేది: 14.08.2024, వేలం ప్రారంభ సమయం: 10.00, వేలం ముగింపు సమయం: 11.50

క్ర.సం.: 09, కేటగిరి: వాటర్ వెండింగ్ మెషీన్స్ (WVMs), కేటలాగ్ నెం.HYB–WVM–005, వివరాలు: ధర్మాబాద్ స్టేషన్ వద్ద స్టాండ్ అలోన్ ప్రాతిపదికన వాటర్ వెండింగ్ మెషీన్స్ నెలకొల్పుట మరియు నిర్వహణ కొరకు కాంట్రాక్ట్ ఇచ్చుట–1 యూనిట్–మొత్తం WVMs–01 యూనిట్. వేలం తేది: 14.08.2024, వేలం ప్రారంభ సమయం: 10.00, వేలం ముగింపు సమయం: 11.50

A0977 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.
PUB/0755

ఇ–టెండరు కోరుతూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా)

దిగువ పనుల కోసం చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, కన్‌స్ట్రక్షన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున **రెండు ప్యాకెట్ల** టెండరింగ్ విధానంలో ఇ–టెండరు కోరుతున్నారు.

క్ర.సం.: 1. NIT No: E29CTrDSC_36-2024-25, తేది: 01-08-2024. **పని పేరు:** దక్షిణ మధ్య రైల్వేలోని మహబూబ్‌నగర్ – దోన్ సెక్షన్‌లో భాగంగా మహబూబ్‌నగర్ – మన్యంకొండ సెక్షన్‌ల మధ్య డబ్లింగ్ చేయడాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత OHEకు మార్పులతోపాటు 107 Sq.mm కాంటాక్ట్ వైర్, L.T. సరఫరా ట్రాన్స్‌ఫార్మర్ స్టేషన్స్ మరియు 65 Sq.mm కేటనరీ వైర్‌తో 2x25 kV, 50 Hz, సింగిల్ ఫేజ్, A.C. ట్రాక్షన్ ఓవర్‌హెడ్ ఎక్విప్‌మెంట్ యొక్క డిజైన్, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పని చేయించుట. **అంచనా వ్యయం:** రూ. 18,25,91,632.53/–. **బయానా/బిడ్ సెక్యూరిటీ:** 10,63,000.00/–. **డాక్యుమెంట్ ధర:** ఉచితంగా ఆన్‌లైన్ టెండరు డాక్యుమెంట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. **పూర్తిచేయు కాలం:** 15 నెలలు. **ముగింపు తేది:** 27–08–2024న 15:00 గంటలు.

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ **https://ireps.gov.in**కు లాగిన్ కాగలరు.
2) బిడ్డరు IREPS.gov.in ద్వారా బిడ్ సెక్యూరిటీని అందించాలి లేదా షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి బ్యాంక్ గ్యారంటీ బాండ్‌గా సమర్పించాలి. బ్యాంక్ గ్యారంటీ బాండ్ అనుబంధం–VII ప్రకారం ఉంటుంది మరియు బిడ్ చెల్లుబాటు వ్యవధి కంటే 90 రోజులపాటు చెల్లుబాటు అవుతుంది. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్స్ చెక్, డిపాజిట్ రసీదులు, FDR మొదలైన వాటి ద్వారా మాన్యువల్ చెల్లింపు అనుమతించబడదు.
3) టెండరుదారు టెండరు ముగింపుకు పదిహేను రోజుల కాలవ్యవధిలో టెండరు దాఖలు కాలంలో తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు.
4) టెండరుదారు టెండరు దాఖలు కాలం యొక్క ప్రారంభ తేదీ వరకు ఏదైనా సవరణ కోసం చూడవలెను (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడినది).

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్–I, కన్‌స్ట్రక్షన్, సికింద్రాబాద్.

టెండరు ప్రకటన
CP/PUB/0756

దిగువ పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు 19.08.2024న 15:00 గం.ల వరకు ఇ–ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం. 1. టెండరు నం: C_SG_36_505 తేది: 27.07.2024 **పని పేరు:** 1. నిజామాబాద్ ఎండ్ వద్ద రోడ్డు నం.2 మరియు రోడ్డు నం.3 మధ్య క్రాస్ ఓవర్ కనెక్షన్ మరియు రోడ్డు నం. 3,4 పొడిగింపు – STBD యార్డ్ యొక్క అప్‌గ్రేడేషన్‌కు సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. 2. నూకపల్లి (NPML) - గంగాధర (GDRA) మధ్య పోడూరు స్టేషన్ వద్ద కొత్త క్రాసింగ్ స్టేషన్ యొక్క ఏర్పాటుకు సంబంధించి సిగ్నలింగ్ ఏర్పాటు. **సుమారు విలువ:** రూ.7,59,21,171.35, **బిడ్ సెక్యూరిటీ, బయానా:** రూ.5,29,600/–, **టెండరు ఫారం ధర:** రూ. 0/–.

తదుపరి వివరాల కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in చూడవలెను. GCC2022 ప్రకారం బిడ్ సెక్యూరిటీ/బయానాను చెల్లించాలి.
టెండరు దార్లందరికీ IRSGCC-2022 ప్రకారం ఇ–టెండరు ఫారాలు ఉచితంగా జారీచేయడమైనది. (Ref. IRGCC 2022 భాగం–1, క్లాజ్–3)

సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, సికింద్రాబాద్

ఇ–టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)
PUB/0757

దిగువ పనుల కోసం సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ–టెండరు కోరుతున్నారు

క్ర.సం. 1. NIT No: C/E.29/TRD/SC/04/2024-25 **టెండరు నం:** C/E.29/TRD/SC/04/2024-25 తేది: 29.07.2024 **పని పేరు:** "SC డివిజన్ – PDPL-NZB సెక్షన్: SC డివిజన్‌లో కి.మీ. 162 నుండి కి.మీ. 164 వరకు ARMU-NZB మధ్య ప్రతిపాదిత కొత్త క్రాసింగ్ స్టేషన్‌కు సంబంధించి TRD ఏర్పాట్లు. **అంచనా వ్యయం:** రూ.2,91,17,173.63 **పూర్తిచేయు కాలం:** 90 రోజులు, **ముగింపు తేది:** 23.08.2024న 15:00 గం.లు.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in కు లాగిన్ కండి.
2) టెండరుదార్లు ఇ–టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
3) టెండరు ఫారం ధర మరియు బయానాను ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.
5) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, TRD, సికింద్రాబాద్

ఇ–టెండరు కోరుతూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా)
PUB/0758

దిగువ పనుల కోసం సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో ఇ–టెండరు కోరుతున్నారు

క్ర.సం. 1. NIT No: C/E.29/TRD/SC/16/2024-25 **టెండరు నం:** C/E.29/TRD/SC/16/2024-25 తేది: 30.07.2024. **పని పేరు:** "SC డివిజన్: 1. వికారాబాద్–పర్లి సెక్షన్‌లోని ఖానాపూర్ వద్ద RL ప్లాట్ ఫారంతో గూడ్సు షెడ్డు సౌకర్యం కోసం అభివృద్ధి చేయాల్సిన అదనపు లూప్‌లైన్ ఏర్పాటుకు సంబంధించి TRD ఏర్పాట్లు. 2. వికారాబాద్–పర్లి సెక్షన్‌లోని భాల్కి వద్ద రెండు అదనపు లూప్‌లైన్ల ఏర్పాటుకు సంబంధించి T